దశ
నిజం.. నిర్భయంగా..

కొడంగల్లో సీఎం రేవంత్ పర్యటన

దశ, రంగారెడ్డి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం కొడంగల్లో సోమవారం పర్యటించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు అక్షయపాత్ర ఫౌండేషన్ నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ కిచెను ఆయన శంకుస్థాపన చేసారు. ఇప్పటికే కొడంగల్ నియోజకవర్గంలోని 316 సర్కార్ స్కూళ్లలో హరే కృష్ణ మూవ్మెంట్ సంస్థ బ్రేక్ ఫాస్ట్ అందిస్తోంది. అది సక్సెస్ కావడంతో ఇదే తరహాలో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

04
మంగళవారం
25-11-2025
WWW.DASHANEWS.COM

మంత్రుల వాట్సప్ హ్యాక్..

దశ, హైదరాబాద్: సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) గ్రూపుతో పాటు పలువురు రాష్ట్ర మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూపులను లక్ష్యంగా చేసుకున్నారు. ఎస్‌బీఐ బ్యాంక్ ఆధార్ అప్‌డేషన్ పేరుతో ఫేక్ ఏపీకే ఫైల్స్‌ను షేర్ చేసి.. తొలుత జర్నలిస్టుల ఫోన్లను హ్యాక్ చేశారు. వారి ఫోన్ల ద్వారానే కీలక గ్రూపుల్లోకి చొరబడ్డారు. ఈ ఘటన రాష్ట్ర పరిపాలనలో కలకలం రేపింది. సైబర్ పోలీసులు వెంటనే అప్రమత్తమై.. ఏపీకే ఫైల్స్, అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని హెచ్చరిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఎన్ని పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నా.. రకరకాల మోసపూరిత విధానాలను అనుసరిస్తూ సవాలు విసురుతున్నారు

తాజాగా.. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) గ్రూపుతో సహా పలువురు రాష్ట్ర మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూపులను లక్ష్యంగా చేసుకుని హ్యాక్ చేయడం తీవ్ర కలకలం రేపుతోంది.ఈ సైబర్ దాడిలో కేటుగాళ్లు అనుసరించిన విధానం తెలివైనదిగా ఉంది. వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) పేరును.. ఆధార్ అప్‌డేషన్ పేరును అడ్డుపెట్టుకున్నారు. మంత్రులు, జర్నలిస్టులు సభ్యులుగా ఉన్న గ్రూపుల్లోకి ప్రవేశించి.. ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని సూచిస్తూ ప్రమాదకర ఏపీకే ఫైల్స్‌ను షేర్ చేశారు. తొలుత ఓ జర్నలిస్టుకు సంబంధించిన ఫోన్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు.. ఆ ఫోన్ ద్వారానే ముఖ్యమంత్రి కార్యాలయం గ్రూపు, డిప్యూటీ సీఎం గ్రూపులు, మంత్రుల అధికారిక గ్రూపులు వంటి అత్యంత కీలకమైన మీడియా సంబంధిత వాట్సాప్ గ్రూపులను ప్రభావితం చేశారు. ఈ ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేసిన వెంటనే.. వినియోగదారుల ఫోన్‌లోని నియంత్రణ వ్యవస్థను హ్యాకర్లు తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారు. అప్పటి నుంచి ఆ ఫోన్ ద్వారానే గ్రూపుల్లో ఎస్‌బీఐ ఆధార్ లింకు పేరుతో ఆ ఫైల్స్ ప్రత్యక్షమయ్యాయి. అయితే.. ఈ హ్యాకింగ్ వార్త వైరల్ అయిన వెంటనే సీఎంవో గ్రూపు అడ్మిన్‌లు స్పందిస్తూ.. 'సీఎంవో గ్రూపు సురక్షితం' అని సమాచారం అందించారు.రాష్ట్ర పరిపాలనలో కీలకమైన సమాచార మార్పిడి జరిగే గ్రూపులను లక్ష్యం చేసుకోవడం వెనుక.. కేవలం డబ్బు దండుకోవడమే కాకుండా.. ప్రభుత్వ సమాచారాన్ని సేకరించడం లేదా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి దురుద్దేశాలు కూడా ఉండే అవకాశం ఉందని సైబర్ నిపుణులు అనుమానిస్తున్నారు.వాట్సాప్ గ్రూపుల హ్యాకింగ్ వ్యవహారం కలకలం రేపిన నేపథ్యంలో.. తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు.

కూంబింగ్ ఆపండి

మూడు రాష్ట్రాల సీఎంలకు మావోయిస్టుల లేఖ. ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన.

దశ, హైదరాబాద్: వరుస ఎదురు కాల్పులు, అగ్ర నేతల లొంగుబాటులతో కుదేలయిన మావోయిపస్టు పార్టు ఆయుధ విరమణపై కీలక ప్రకటన చేసింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్రాల ముఖ్యమంత్రులకు బహిరంగ లేఖ రాసింది. మూడు రాష్ట్రాల్లో కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధ విరమణపై తేదీని ప్రకటిస్తామని లేఖలో పేర్కొంది. ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే అప్పటి నుంచి ఆయుధాలను వదిలేస్తామని ప్రకటించింది. ఇప్పటికే బస్వరాజు ఎన్కౌంటర్ తర్వాత పార్టీ పునర్నిర్మాణం, వ్యూహాత్మక మార్పులు అవసరమని గుర్తించి ఆయుధ విరమణపై ప్రకటన చేస్తామని లేఖలో పేర్కొంది. సీసీఎంలో తీసుకున్న నిర్ణయం మేరకు జోనల్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్టు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది.

డబుల్ రిజిస్ట్రేషన్లకు చెక్

మొదటి పేజీ తరువాయి

ఇందులో నమోదైతే, వాటిని మార్చడం లేదా చెరిపివేయడం అసాధ్యం.ఒక వ్యక్తి పేరు మీద ఇప్పటికే రిజిస్టర్ అయిన ఆస్తిని.. మళ్లీ వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయడానికి ఈ సిస్టమ్ అస్సలు ఒప్పుకోదు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు వంటి నిషేధిత జాబితాలోని ఆస్తుల వివరాలను ఈ టెక్నాలజీలో నిక్షిప్తం చేస్తారు. వాటిని ఎవరైనా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నిస్తే... సాఫ్ట్‌వేర్ వెంటనే తిరస్కరిస్తుంది. దీనివల్ల సబ్ రిజిస్ట్రార్ల పాత్ర లేకుండానే అక్రమాలు ఆగిపోతాయి.డబుల్ రిజిస్ట్రేషన్ల బెడద,ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించడానికి 'సర్వే నంబర్ బ్లాక్' విధానాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ కొత్త సిస్టమ్‌లో.. ఒక సర్వే నంబర్‌లో ఎంత భూమి విస్తీర్ణం ఉంది.. అందులో ఎంత రిజిస్ట్రేషన్ అయింది.. ఎంత మిగిలి ఉంది అనే లెక్కలు పక్కాగా తెలుస్తాయి. ఉన్న భూమి కంటే ఒక్క గజం ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నించినా.. సాఫ్ట్‌వేర్ వెంటనే లావాదేవీని ఆపేస్తుంది. ఈ టైటిల్ విధానం అమల్లోకి వస్తే.. భవిష్యత్తులో ఆస్తిపై ఎవరి పేరు మీద, ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో ఆస్తి ఉంది అనే పూర్తి వివరాలు ఒకే పత్రంలో ఉంటాయి. కొత్త విధానంలో.. ఆస్తి చరిత్రను పూర్తిగా పరిశీలించేందుకు 1983 నుంచి ఉన్న ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) వివరాలను కూడా అనుసంధానించనున్నారు. దీనివల్ల ఆ ఆస్తి గత 40 ఏళ్లుగా ఎవరెవరి చేతులు మారింది.. లింక్ డాక్యుమెంట్లు సరిగ్గా ఉన్నాయా అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. పాత రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం కావడం వల్ల ఆస్తి చరిత్ర మొత్తం ఆన్‌లైన్‌లో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది.

కాలనీలో సమస్యలు పరిష్కరించండి

మొదటి పేజీ తరువాయి

పరిష్కరించాలని సూచించారు. అనంతరం కాలనీవాసులు పెద్ద అంబర్పేట మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డిని మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. స్పందించిన కమిషనర్ రవీందర్ రెడ్డి అతి తొందరలో ఎమ్మెల్యే రంగారెడ్డి ఆదేశాల మేరకు కాలనీల సమస్యలు పరిష్కరానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శేషు, వీరారెడ్డి, పి. శేఖర్ రెడ్డి, అజీజ్, నాగేశ్వరరావు, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా 23వ వార్డు పరిధిలోని రామకృష్ణాపురం, శ్రీనివాస నగర్ కాలనీలకు చెందిన అసోసియేషన్ సభ్యులు మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రంగారెడ్డి కి పలు సమస్యలపై వినతి పత్రం అందిచారు.

బాలీవుడ్ లెజండరీ హీరో ధర్మేంద్ర కన్నుమూత

దశ, హైదరాబాద్: బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర (89) అనారోగ్యంతో సోమవారం తుదిశ్వాస విడవడం సినీ ప్రపంచానికి పెద్ద షాక్‌గా మారింది. ఆయన మృతితో బాలీవుడ్‌లో విషాద ఛాయలు నెలకొన్నాయి. అమితాబ్ బచ్చన్, ఆమిర్ ఖాన్ సహా పలువురు ప్రముఖులు ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ఆరు దశాబ్దాల సినిమా జీవితంలో అనేక హిట్‌లతో కోట్లాది అభిమానులను సంపాదించిన ధర్మేంద్ర, డిసెంబరు 25న విడుదల కానున్న 'ఇక్కీస్' చిత్రంలో కీలక పాత్ర పోషించారు. గతంలో ఆయన చనిపోయినట్లు వచ్చిన పుకార్లను ధర్మేంద్ర స్వయంగా ఖండించినప్పటికీ, ఈసారి వచ్చిన వార్త నిజం కావడంతో అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

ఆరు దశాబ్దాలుగా సినీ పరిశ్రమలో నటిస్తూ కోట్లాది మంది హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నటుడు ధర్మేంద్ర 89 ఏళ్ల వయస్సులోనూ తన సినిమాల పట్ల ఉన్న ప్రేమను తగ్గించుకోలేదు. డిసెంబరు 8న 90వ ఏట అడుగుపెట్టబోతున్న సమయంలోనే ఇలాంటి విషాదం చోటుచేసుకోవడంతో అభిమానులు మరింత విచారంలో మునిగిపోయారు. ధర్మేంద్ర కీలక పాత్ర పోషించిన 'ఇక్కీస్' సినిమా డిసెంబరు 25న విడుదలకు సిద్ధంగా ఉంది. పరమవీర చక్ర గ్రహీత అరుణ్ ఖేతర్‌పాల్ బయోపిక్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ధర్మేంద్ర, ఖేతర్‌పాల్ తండ్రి పాత్రను పోషించారు. ఆయన చివరిగా నటించిన ఈ సినిమా ఇప్పుడు భావోద్వేగాలకు కేంద్ర బిందువైంది.

ధర్మేంద్ర బాలీవుడ్‌లో 'హీ మాన్ ఆఫ్ ఇండియన్ సినిమా'గా, మాస్ హీరోగా, చాక్లెట్ బాయ్‌గా, యాక్షన్ స్టార్‌గా అనేక రూపాల్లో ప్రేక్షకులకు చేరువయ్యారు. 'షోలే', 'సత్యకామ్', 'చుప్ చుప్ కే', 'సీతా ఔర్ గీతా', 'యాదోన్ కీ బారాత్', 'రజియా సుల్తాన్', 'ధర్మ్‌వీర్' వంటి చిత్రాలతో ఆయన నటనకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గౌరవం దక్కింది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత నిలకడైన కెరీర్ సాగించిన నటుల్లో ఆయన ముందు వరుసలో ఉంటారు. 1960లో ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ధర్మేంద్ర 2025 వరకు సినిమాల్లో చురుకుగా కొనసాగడం అరుదైన ఘనతగా చెప్పుకోవాలి.

రౌడీ షీటర్ల ఇళ్లకు సీపీ సజ్జనర్

లంగర్ హౌస్, టోలిచౌకిల్లో అర్ధరాత్రి ఆకస్మిక పర్యటన

దశ, హైద్రాబాద్ : హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, అర్ధరాత్రి పెట్రోలింగ్ వాహనంలో స్వయంగా గస్తీ నిర్వహించారు. సైరన్, ఎలాంటి ఆర్భాటం లేకుండా ఆ వాహనంలోనే లంగర్ హౌజ్ పీఎస్ పరిధిలోని ఎండీ లైన్స్, ఆశాం నగర్, డిఫెన్స్ కాలనీల్లోని రౌడీ షీటర్ల ఇళ్లకు నేరుగా వెళ్లారు. ఇంట్లోనే ఉన్న రౌడీ షీటర్లను నిద్రలేపి___ వారి నేర చరిత్ర, ప్రస్తుత జీవనశైలి, ఉపాధి పరిస్థితులు, సామాజిక వ్యవహార ధోరణులపై ఆరా తీశారు. మళ్లీ నేరాల వైపు అడుగు వేస్తే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. నేర ప్రవృత్తి వీడి సన్మార్గంలోకి రావాలని వారికి హితవు పలికారు. ఆదివారం అర్ధరాత్రి సౌత్ వెస్ట్ జోన్‌లో నగర సీపీ వీసీ సజ్జనర్, ఆకస్మిక పర్యటన చేశారు. రాత్రి 12:00 గంటల నుండి 3:00 గంటల వరకు లంగర్ హౌస్, టోలిచౌకి పోలీస్ స్టేషన్ల పరిధిలోని రహదారులు, కీలక ప్రాంతాలు, సున్నితమైన పాయింట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. టోలిచౌకి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి.. స్టేషన్ జనరల్ డైరీ, రాత్రి చేసిన ఎంట్రీలు, డ్యూటీలో ఉన్న సిబ్బంది హాజరు వివరాలు, వారికి అప్పగించిన బాధ్యతలను సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, మాట్లాడుతూ___ రాత్రి వేళల్లో పోలిసింగ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎలా స్పందిస్తున్నారన్న విషయాన్ని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఆకస్మిక పర్యటనలు చేస్తున్నట్లు తెలిపారు. పీపుల్ వెల్ఫేర్ పోలిసింగ్‌లో భాగంగా చేపడుతున్న ఈ పర్యటనలు సిబ్బంది బాధ్యతా భావాన్ని పెంపొందించడమే కాకుండా, సేవల నాణ్యతను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు.

కార్పొరేటర్లను ప్రశంసించిన కేటీఆర్

దశ, హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో కార్పొరేటర్లు పోరాడిన తీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ భవన్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కార్పొరేటర్లతో ఆయన సమావేశమయ్యారు. బల్దియా సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పార్టీ వెంట ఉన్న ప్రతి కార్పొరేటర్‌కు భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని అన్నారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల పాటు ఎలాంటి అవినీతికి తావులేకుండా పనిచేశారని, కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతంగా సేవలందించారని ప్రశంసించారు. ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కార్పొరేటర్లు అద్భుతంగా పోరాడారని అభినందించారు.పరిశ్రమలకు కేటాయించిన వాటితో పాటు హైదరాబాద్‌లో భూముల అమ్మకంపై జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో నిలదీయాలని కార్పొరేటర్లకు దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వం వైఫల్యంపై నిలదీయాలని సూచించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ అందరినీ గెలిపించుకుంటుందని వారికి కేటీఆర్ భరోసా ఇచ్చారు.

2027 జనాభా గణనకు సిద్ధం..!

మిమ్మల్ని అడిగే ప్రశ్నలు ఇవే..!

ఇందు కోసం 30కిపైగా ప్రశ్నల జాబితా సిద్ధం

దేశవ్యాప్తంగా తొలిదశ సర్వే కోసం రిహార్సల్స్

రెండో దశలో 2027లో దేశవ్యాప్తంగా జనాభా గణన.



దశ, న్యూ ఢిల్లీ: కొత్త ఏడాది 2027 జనాభా గణన ప్రారంభం కాబోతున్నది. ఎన్యుమరేటర్లు ఇండ్లకు చేరుకొని సమాచారం సేకరించారు. సర్వేయర్లంతా మీ ఇంటి నిర్మాణం నుంచి దాని ఉపయోగం వరకు ప్రతిదాని సమాచారం సేకరించనున్నదారు. ఉదాహరణకు సౌరశక్తి నుంచి ఇంటర్నెట్ వినియోగం వరకు ప్రతిదానిపై సమాచారాన్ని కోరనున్నారు. ఇంటి నేల, పైకప్పు, గోడలు దేనితో తయారు చేస్తారు? ఇల్లు నివాసంగా ఉపయోగిస్తున్నారా? కార్యాలయమా..? గెస్ట్‌హౌసా? ప్రార్థన స్థలం కూడా ఉందా?.. కాలువ, నది, బావి, చేతిపంపు, నల్లాల ద్వారా నీరు అందుతుందా? ప్యాకేజ్డ్, సీసాల్లో నీటిని ఉపయోగిస్తారా? అనే సమాచారాన్ని సేకరించనున్నారు. అలాగే, టెలిఫోన్లు, స్మార్ట్‌ఫోన్ల గురించిన సమాచారం కూడా సేకరించనున్నారు. దీని ఉద్దేశం కేవలం దేశ ప్రజల జీవన ప్రమాణాలు అర్థం చేసుకోవడమే. డేటా అభివృద్ధి చెందిన భారత ప్రచారంలో కొత్త విధానాలను రూపొందించడంలో, ఇప్పటికే ఉన్న విధానాల్లోని లోపాలను సరిదిద్దడంలో సహాయపడనున్నది.2027 జనాభా లెక్కల మొదటి దశ కోసం గృహాల జాబితా, గృహాల గణన షెడ్యూల్ జాబితాను తయారు చేసే ప్రచారాన్ని కేంద్రం ముమ్మరం చేసింది. ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరుగనుండగా.. ఇందు కోసం 30కిపైగా ప్రశ్నల జాబితా సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో జారీ చేయనున్నారు. ఇంటి యజమాని నుంచి ఇంట్లో ఉన్న కారు, మోటార్ సైకిల్, సైకిల్, మోపెడ్ గురించిన సమాచారం సేకరిస్తారు. ఇంట్లో వంట చేయడానికి ఏమి ఉపయోగిస్తున్నారు? కలప, పంట వ్యర్థాలు, పిడకలు, బొగ్గు, గోబర్ గ్యాస్, కిరసనాయిల్, ఎల్‌పీజీ, పీఎన్‌జీ, సోలార్ ఎనర్జీ ఇలా ఏం వాడుతున్నారో తెలుసుకొని రికార్డు చేయనున్నారు. టీవీ, ల్యాప్‌టాప్, ల్యాండ్‌లైన్, మొబైల్ ఫోన్‌లలో డిష్, డీటీహెచ్ వినియోగిస్తున్నా ఆ సమాచారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే గోధుమ, జొన్న, బియ్యం, మిల్లెట్, మొక్కజొన్న వాడకం గురించి కూడా ప్రశ్నలు ఉంటాయి.2027 జనాభా లెక్కల మొదటి దశ వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో ఇళ్ల వివరాలు, అందులో నివసించే ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలుసుకోనున్నారు. ప్రస్తుతం, లడఖ్, పశ్చిమ బెంగాల్ మినహా దేశవ్యాప్తంగా తొలిదశ సర్వే కోసం రిహార్సల్స్ జరుగుతున్నాయి. ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి డేటాను సేకరించి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయనున్నారు. తొలిసారిగా డిజిటలైట్ చేస్తుండడం వల్ల జనాభా గణన డేటా త్వరలోనే అందుబాటులోకి రానున్నది. రెండో దశలో 2027లో దేశవ్యాప్తంగా జనాభా గణన ఉంటుంది. ఇందులో కుల గణన కూడా ఉంటుంది. స్వాతంత్ర్యం తర్వాత జనాభా గణణలో మొబైల్ యాప్స్, పోర్టల్స్‌ను ఉపయోగిస్తారు. ఇందుకు సంబంధించిన

ఎకరం రూ.137.25 కోట్లు

దశ, హైదరాబాద్: హెచ్ఎండీఏ కోకాపేట భూముల వేలంలో రికార్డు బద్దలైంది. ఎకరానికి రూ.137.25 కోట్లు చొప్పున పోయింది. ఫ్లాట్ట్‌నెంబర్ 17, 18 స్థలాలకుగానూ ఈధరపలికింది. కోకాపేట నియోపోలిస్‌లో మొత్తం 41 ఎకరాల విస్తీర్ణంలోని ఆరు ప్లాట్లను హెచ్ఎండీఏ వేలం వేసిన సంగతి తెలిసిందే. కోకాపేట్ ప్లాట్లకు ఎకరానికి 99కోట్ల ఆఫ్‌సెట్ ధరతో ఇవాళ ఈ రెండు ప్లాట్లను విక్రయించింది. ప్లాట్ నెంబర్17లో 4.59 ఎకరాలు, 18లో 5.31 ఎకరాలు ఉంది. మొత్తం 9.9 ఎకరాలకు గానూ 1,355.33 కోట్లు ధర పలికింది. ఇక నవంబర్ 24న, 28న, డిసెంబర్ 3న మిగతా ప్లాట్లకు వేలం జరగనుంది. గోల్డెన్ మైల్‌లోని సైట్2లో 1.98 ఎకరాలు, మూసాపేట్‌లో 11.48 ఎకరాలు, 3.18 ఎకరాల్లోని రెండు సైట్లను వేలం వేయనుంది. గోల్డెన్ మైల్‌కు 70 కోట్లు, మూసాపేట్ సైట్‌ను 75 కోట్ల చొప్పున ఆఫ్‌సెట్ ధరను హెచ్ఎండీఏ ఇప్పటికే నిర్ణయించింది.

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPLANA, RNI Reg No. TGTEL/25/A4195.